## సమాజ పురోగతిలో మహిళలది కీలకపాత్ర

- వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా



**వికారాబాద్, రాజముద్ర న్యూస్ :**

నేడు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సంధర్భంగా వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా జిల్లాలోని మహిళలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సంధార్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ మహిళలకు గౌరవం, సమాన అవకాశాలు లభించే సమాజంలోనే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. నేటి తరం మహిళలు విద్య, ఉద్యోగం, వ్యాపారం, క్రీడలు, రాజకీయ రంగాల్లో తమ ప్రతిభను చాటుతూ సమాజ పురోగతిలో కీలక పాత్ర పోషిస్తున్నారని ఎస్పీ అన్నారు. మహిళలు అన్ని రంగాల్లో విజయాలు సాధిస్తూ దేశ అభివృద్ధిలో భాగస్వాములు అవుతున్నారని పేర్కొన్నారు. దేశ నిర్మాణంలో మరింత మంది మహిళలు ఆత్మవిశ్వాసం, పట్టుదల, సంకల్పంతో ముందుకు రావాలని ఎస్పీ ఆకాంక్షించారు. మహిళల భద్రత, రక్షణ విషయం లో పోలీస్ శాఖ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని ఎస్పీ స్పష్టం చేశారు. మహిళలపై జరిగే నేరాలను అరికట్టేందుకు జిల్లా పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని తెలిపారు. అవసరమైనప్పుడు మహిళలు నిర్భయంగా పోలీసులను సంప్రదించాలని, వారి ఫిర్యాదులను వేగంగా పరిష్కరించేందుకు పోలీస్ శాఖ కట్టుబడి ఉందని ఎస్పీ భరోసా ఇచ్చారు. మహిళల భద్రత కోసం ప్రభుత్వం పోలీస్ శాఖ అనేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ముఖ్యంగా యువతలో అవగాహన పెంపొందించేందుకు పాఠశాలలు, కళాశాలలు గ్రామాల్లో షీ టీమ్, కళ జాత బృందం ద్వారా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. మహిళలు తమ హక్కులు, చట్టాలు, భద్రతకు సంబంధించిన సేవలపై అవగాహన కలిగి ఉండాలని ఎస్పీ సూచించారు. ప్రతి మహిళా తన హక్కులపై అవగాహన పెంపొందించుకుని ధైర్యంగా ముందుకు సాగుతూ తన లక్ష్యాలను సాధించాలని ఎస్పీ పిలుపునిచ్చారు.

## ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో ప్రజలు భాగస్వామ్యం కావాలి



**ఖమ్మం, రాజముద్ర న్యూస్..**

అభివృధి,సంక్షేమ పథకాలను ప్రజలకు మరింత చేరువ చేసేందుకే సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక పేరుతో 99 రోజులు పాటు ప్రత్యేక కార్యాచరణకు శ్రీకారం చుట్టిందని కూసుమంచి మండలంలోని మల్లాయిగూడెం సర్పంచ్ బాదావత్ నరేష్ అన్నారు.99 రోజుల ప్రణాళికలో భాగంగా రెండో రోజున ప్రభుత్వ కార్యాలయాలైన ప్రాథమిక పాఠశాల,అంగన్వాడీ కేంద్రాలు,గ్రామ పంచాయితీ కార్యాలయం ఆవరణలో పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టారు.చెత్తా చెదారాన్ని తొలగించి శుభ్రం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రజా సమస్యలను తెలుసుకుని పరిష్కార మార్గాలు చేపట్టాలని ప్రజా ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు.. అదే విధంగా గ్రామాభివృద్ధి దృష్ట్యా మౌళిక సదుపాయాలను కల్పించడం జరుగుతుందన్నారు.ప్రగతి ప్రణాళికలో ప్రజలు భాగస్వామ్యం కావాలని కోరారు. ఉప సర్పంచ్ జవ్వాజి లావణ్య,వార్డు సభ్యులు దాసరి భద్రయ్య, బాదావత్ ఆనంద్,భూక్యా జ్యోతి,వాంకుడోత్ బుజ్జి, పంచాయితీ కార్యదర్శి నాగమణి,గ్రామపెద్దలు దాసరి గోపి,చేబోలు మహేష్,దాసరి వీరయ్య,భూక్యా రామారావు,పంచాయితీ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతటి విజయ్ కుమార్ జన్మదిన వేడుకలు



**సూర్యాపేట,రాజముద్ర న్యూస్**

సూర్యాపేట బులియన్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు ప్రముఖ వ్యాపారవేత్త అంతటి విజయ్ కుమార్ జన్మదిన వేడుకలను సూర్యాపేట పట్టణంలో ఘనంగా నిర్వహించారు. శనివారం ఉదయం వాణిజ్య భవన్ సెంటర్ వద్ద కూలి పనులకు వెళ్లే వారికి అల్పాహారం పంపిణీ చేశారు.అంతటి విజయకుమార్ జ్యూయలరీ షాపులో జన్మదినం సందర్భంగా పలువురు పట్టణ జ్యూవెలరీ మర్చంట్స్ హాజరై శుభాకాంక్షలు తెలియజేశారు. అంతటి విజయకుమార్ ను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వ్యాపారులు కేక్ కటింగ్ చేపించి శుభాకాంక్షలు తెలియజేశారు. స్వీట్లు పంపిణీ చేశారు.తన జన్మదినం సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసిన జ్యూయలరీ మర్చంట్ అసోసియేషన్ వ్యాపారులకు, ప్రముఖులకు అందరికి అంతటి విజయ కుమార్ ధన్యవాదాలు తెలియజేశారు.

## ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో ప్రజలు
# గ్రామ అభివృద్ధి కోసం సహకరించాలి

- లావూరి కోటేశ్వరరావు

**ఖమ్మం, రాజముద్ర న్యూస్..**



అభివృధి,సంక్షేమ పథకాలను ప్రజలకు మరింత చేరువ చేసేందుకే సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక పేరుతో 99 రోజులు పాటు ప్రత్యేక కార్యాచరణకు శ్రీకారం చుట్టిందని నేలకొండపల్లి మండలంలోని మండ్రాజుపల్లి సర్పంచ్ లావూరి కోటేశ్వరరావు అన్నారు.99 రోజుల ప్రణాళికలో భాగంగా రెండో రోజున ప్రభుత్వ కార్యాలయాలైన ప్రాథమిక పాఠశాల,అంగన్వాడీ కేంద్రాలు,గ్రామ పంచాయితీ కార్యాలయం ఆవరణలో పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టారు.చెత్తా చెదారాన్ని తొలగించి శుభ్రం చేయించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రజా సమస్యలను తెలుసుకుని పరిష్కార మార్గాలు చేపట్టాలని ప్రజా ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు..

అదే విధంగా గ్రామాభివృద్ధి దృష్ట్యా మౌళిక సదుపాయాలను కల్పించడం జరుగుతుందన్నారు.ప్రగతి ప్రణాళికలో ప్రజలు భాగస్వామ్యం కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు నెల్లూరి భద్రయ్య, గ్రామ సర్పంచ్ లావూరి కోటేశ్వరరావు, ఉప సర్పంచ్ పల్లెపొంగు కవిత, కార్యదర్శి రామారావు,వార్డు సభ్యులు తన్నీరు ఉమరాణి, పెద్దిరాజు ప్రవీణ్,సాలె రమాదేవి, బొర్రా మహేష్, పల్లెపంగు నాగరాజు, బొల్లం శ్రీనివాస రావు, బొంత దుర్గయ్య, పాఠశాల ఉపాధ్యాయులు గురవయ్య, నాగుల మీరా, అంగన్వాడీ సిబ్బంది తుమ్మ సుజాత, నవ్య, ఆశ వర్కర్ మంజుల, జ్యోతి, గ్రామ దీపిక సునీత,గ్రామ కాంగ్రెస్ నాయకులు కొమరగిరి హనుమంతరావు, బొర్రా కృష్ణారావు, నెల్లూరి అప్పారావు, తోళ్ళ ఉపేందర్, తోళ్ళ లక్ష్మణ్, తుమ్మ ఉపేందరావు. సాలె రవి, గ్రామ పంచాయతీ కార్మికులు వీరభద్రం, కృష్ణయ్య,వీరబాబు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

# పారిశుధ్య కార్మికుల సేవలు అమూల్యం

- మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది

**సూర్యాపేట,రాజముద్ర న్యూస్**



"పట్టణ పరిశుభ్రతలో పారిశుధ్య కార్మికుల పాత్ర ఎంతో కీలకమని వారి సేవలు సమాజానికి అమూల్యమైనవని మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది అన్నారు. "99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక"లో భాగంగా సూర్యాపేట మున్సిపల్ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం శనివారం సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా 15 మంది మహిళ పారిశుధ్య కార్మికులను చైర్‌పర్సన్ సత్కరించారు.ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో పారిశుధ్య కార్మికులు కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. వారి సేవలను గుర్తిస్తూ మహిళా దినోత్సవం సందర్భంగా వారిని సత్కరించడం ఆనందంగా ఉందన్నారు. అలాగే ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ వస్తువులకు బదులుగా పర్యావరణానికి అనుకూలమైన వస్తువులను ఉపయోగించే అలవాటు చేసుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా మహిళ పారిశుధ్య కార్మికులకు టిఫిన్ బాక్సులు అందజేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సిఎచ్. హన్మంతరెడ్డి, వైస్ చైర్‌పర్సన్ షఫీ ఉల్లా, మేనేజర్ బుచ్చిబాబు, ఆర్వో కళ్యాణి, టీపీవో సోమయ్య, సానిటరీ ఇన్స్పెక్టర్లు సారగాండ్ల శ్రీనివాస్, యాదగిరి, ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ శివ ప్రసాద్, టీఎంసీ శ్వేతా, సీఓలు, ఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.



# మెనూ ప్రకారం వంట చేయాలి

- జడ్పిసిఓ చందర్ నాయక్

**రామారెడ్డి రాజముద్ర న్యూస్ :**

రామారెడ్డి మండలం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక భాగంగా రామారెడ్డి కస్తూర్బా పాఠశాలను జడ్పీ సీఈవో చందర్ నాయక్ సందర్శించాడు, వంటగదిని తనిఖీ చేసి మెనూ ప్రకారం వంటలు చేయాలని పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు, విద్యార్థులతో మాట్లాడి చదువుతోపాటు భోజనం ఎలాగా ఉందని అడిగి తెలుసుకున్నారు, అలాగే కన్నాపూర్ తండా, కన్నాపూర్ గ్రామంలో అంగన్వాడి స్కూల్ ను సందర్శించి రిజిస్టాలను చూశారు అనంతరం మెనూ ప్రకారం వంట చేయాలని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నగేష్ గుప్తా, ఎంపీ ఓ తిరుపతిరెడ్డి, ఏపీవో ధర్మారెడ్డి, రామారెడ్డి సర్పంచ్ బండి ప్రవీణ్, కన్నాపూర్ తండా సర్పంచ్ గోవింద నాయక్, కన్నాపూర్ సర్పంచ్ గొల్ల మహేష్, వార్డ్ మెంబర్లు, ప్రజాప్రతినిధులు, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలి

- జిల్లా పరిషత్ మాజీ ఫ్లోర్ లీడర్ నా రెడ్డి మోహన్ రెడ్డి

**రామారెడ్డి, రాజముద్ర న్యూస్**



పరీక్షల్లో విద్యార్థులు నిర్భయంగా పరీక్షలు రాసి, మంచి ప్రతిభను కనబరచాలని విద్యార్థుల ఉద్దేశించి జిల్లా పరిషత్ మాజీ ఫ్లోర్ లీడర్ నా రెడ్డి మోహన్ రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని అన్నారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు పరీక్ష అట్టలను అందజేశారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే విద్యార్థులకు మధ్యాహ్న భోజన చార్జీలను పెంచి, నాణ్యమైన భోజనాన్ని అందిస్తుందని, మధ్యాహ్న భోజన నిర్వహకులకు ఆర్థిక ఇబ్బందులను తగ్గించిందని తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు సర్పంచ్ చాకలి లతా శ్రీనివాస్, ఉప సర్పంచ్ దయానంద్, మాజీ సొసైటీ చైర్మన్ స్వామి గౌడ్, పాలక వర్గ సభ్యులు, పంచాయతీ కార్యదర్శి సాగర్, కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, రగోతం రెడ్డి, చిన్న గంగారెడ్డి, పంగా రాజ్యం, ఎల్లం, కీసరి లక్ష్మణ్, కూడెల్లి స్వామి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## అంతర్జాతీయ మహిళా దినోత్సవం శుభాకాంక్షలు

- కె.నరసింహ ఐపిఎస్,ఎస్పి సూర్యాపేట జిల్లా

**సూర్యాపేట,రాజముద్ర న్యూస్**

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జిల్లా ఎస్పి నరసింహ ఐపిఎస్ జిల్లా లోని మహిళలందరికీ జిల్లా పోలీస్ శాఖ తరపున హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందార్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ మహిళలకు గౌరవం సమాన అవకాశాలు లభించే సమాజంలోనే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. నేటి తరం మహిళలు విద్య, ఉద్యోగం, వ్యాపారం, క్రీడలు, రాజకీయ రంగాల్లో తమ ప్రతిభను చాటుతూ సమాజ పురోగతిలో కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. మహిళలు అన్ని రంగాల్లో విజయాలు సాధిస్తూ దేశ అభివృద్ధిలో భాగస్వాములు అవుతున్నారని పేర్కొన్నారు. దేశ నిర్మాణంలో మరింత మంది మహిళలు ఆత్మవిశ్వాసం, పట్టుదల సంకల్పంతో ముందుకు రావాలని ఆకాంక్షించారు. మహిళల భద్రత రక్షణ విషయంలో పోలీస్ శాఖ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని స్పష్టం చేశారు. మహిళలపై జరిగే నేరాలను అరికట్టేందుకు జిల్లా పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని తెలిపారు. అవసరమైనప్పుడు మహిళలు నిర్భయంగా పోలీసులను సంప్రదించాలని, వారి ఫిర్యాదులను వేగంగా పరిష్కరించేందుకు పోలీస్ శాఖ కట్టుబడి ఉందని భరోసా ఇచ్చారు. మహిళల భద్రత కోసం ప్రభుత్వం పోలీస్ శాఖ అనేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయని తెలిపారు. ముఖ్యంగా యువతలో అవగాహన పెంపొందించేందుకు పాఠశాలలు,కళాశాలలు గ్రామాల్లో షీ టీమ్, కళ జాత బృందం ద్వారా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు . మహిళలు తమ హక్కులు, చట్టాలు మరియు భద్రతకు సంబంధించిన సేవలపై అవగాహన కలిగి ఉండాలని ఎస్పీ సూచించారు. ప్రతి మహిళా తన హక్కులపై అవగాహన పెంపొందించుకుని ధైర్యంగా ముందుకు సాగుతూ తన లక్ష్యాలను సాధించాలని ఎస్పీ పిలుపునిచ్చారు.

## ప్రముఖ టీవీ జర్నలిస్ట్ రాజశేఖర్ శర్మ కన్నుమూత

**హైదరాబాద్, రాజముద్ర న్యూస్:** ప్రముఖ టీవీ ఛానళ్లలో సుదీర్ఘ కాలం పాటు ఉన్నత పదవుల్లో సేవలందించిన పల్లె రాజశేఖర్ శర్మ శనివారం ఉదయం గుండె పోటుతో కన్నుమూశారు. గత కొంతకాలంగా గుండె సంబంధిత సమస్యతో బాధపడుతున్న ఆయన, పరిస్థితి విషమించడంతో తుదిశ్వాస విడిచారు. రాజశేఖర్ శర్మ మరణ వార్త తెలియగానే తెలుగు మీడియా రంగం ఒక్కసారిగా దిగ్భ్రాంతికి లోనైంది. వివిధ టీవీ ఛానళ్ల యాజమాన్యాలు, తోటి సిబ్బంది, జర్నలిస్టులు ఆయన మృతికి ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. వృత్తి పట్ల ఎంతో నిబద్ధతతో పనిచేసే రాజశేఖర్ శర్మ మరణం మీడియా రంగానికి తీరని లోటని సహచరులు కొనియాడారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, ఈ కష్టసమయంలో తామంతా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. రాజశేఖర్ శర్మ స్వగ్రామమైన గిద్దలూరులోని పీఆర్ కాలనీలో విషాద ఛాయలు అలుముకున్నాయి. సొంత ఊరిపై మమకారంతో అందరితో ఎంతో ఆప్యాయంగా ఉండేవారని, ఆయన మరణాన్ని జీర్ణించుకోలేకపోతున్నామని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేశారు. మృదుస్వభావిగా, నిరంతరం ప్రజా సమస్యల పట్ల స్పందించే వ్యక్తిగా ఆయనకు మంచి గుర్తింపు ఉంది. రాజశేఖర్ శర్మ భౌతికకాయాన్ని సందర్శించి పలువురు నివాళులర్పించారు.

# ప్రజాపాలన ప్రగతి ప్రణాళికను విజయవంతం చేయాలి

**ఖమ్మం, రాజముద్ర న్యూస్:** తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో ప్రజలు,ప్రజా ప్రతినిధులు,అధికారులు భాగస్వామ్యమై విజయవంతం చేయాలని జెడ్పీ సిఈఓ దీక్షారైనా అన్నారు.99 రోజుల ప్రణాళికలో భాగంగా రెండో రోజున కూసుమంచి మండలంలోని పాలేరు గ్రామాన్ని శనివారం ఆమె సందర్శించారు.గ్రామంలోని బస్టాండ్,ప్రభుత్వ పాఠశాలల పరిసరాలను సందర్శించి చేపడుతున్న పారిశుధ్య కార్యక్రమాలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో చేపట్టబోయే పారిశుధ్య పనులను సమగ్ర ప్రణాళికతో పూర్తి చేయాలని తెలిపారు.గ్రామ సభల ద్వారా ప్రజా సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించాలన్నారు. వైద్య, ఆరోగ్య సేవలను ప్రజలకు అందించాలని,మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే నష్టాల పై యువతకి అవగాహన కల్పించాలని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లో మరుగుదొడ్లను పరిశీలించి తప్పకుండా శుభ్రత పాటించాలని తెలిపారు.

**ఈసీఆర్ అమలు తీరు పరిశీలన**

విద్యార్థుల్లో చదివే నైపుణ్యాలను మెరుగుపరచాలని జెడ్పీ సిఈఓ దీక్షారైనా ఉపాధ్యాయులకు సూచించారు.ఈసిఆర్(ఎవ్రీ చైల్డ్ రీడ్) కార్యక్రమం అమలు తీరు పర్యవేక్షణలో భాగంగా ఆమె పాలేరు ప్రాథమిక పాఠశాలను సందర్శించారు.బోర్డు పై అక్షరాలను,పదాలను రాసి విద్యార్థులతో చదివించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి విద్యార్థి పై వ్యక్తిగత శ్రద్ధ వహించాలని,ప్రతి ఒక్కరిరూ అక్షరాలను గుర్తించడమే కాకుండా పదాలు,వాక్యాన్ని చదివేలా దృష్టి సారించాలని ఉపాధ్యాయులకు తగు సలహాలు, సూచనలు చేశారు.మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించి మెనూ ప్రకారం విద్యార్థులకు రుచికరమైన ఆహారాన్ని అందించాలన్నారు.ఈ కార్యక్రమంలో డిపిఓ రాంబాబు,ఎంపిఓ రాజారావు,సర్పంచ్ బానోత్ నాగేశ్వరావు,ఉప సర్పంచ్ ఉపేందర్, ఉపాధ్యాయురాళ్లు నాగలక్ష్మి ,సృజన,వార్డు సభ్యులు,గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

**జెడ్పీ సిఈఓ దీక్షారైనా పాలేరు బస్టాండ్,ప్రభుత్వ పాఠశాలల సందర్శన**



# మహిళా సాధికారత సాధించినప్పుడే మహిళలకు నిజమైన గౌరవం

**ఖమ్మం, రాజముద్ర న్యూస్**



సమాజంలో మహిళలు పురుషుల తో పాట అన్ని రంగాల్లో మహిళలు రాణిస్తున్నారు. మహిళలకు చట్టసభల్లో 50 శాతం రిజర్వేషన్ కల్పించి గౌరవించాలని అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా పలు మహిళ నాయకురాలులు కోరుతున్నారు. సమాజంలో స్త్రీ పాత్ర ఎంత ముఖ్యమని స్త్రీ లేనిదే సమాజం ఉనికి లేదని స్త్రీల పట్ల ప్రతి ఒక్కరు గౌరవప్రదంగా నడుచుకోవాలని మహిళలు కోరుతున్నారు. ఏటా మార్చి 8 న ప్రపంచ వ్యాప్తంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకుంటారు. మహిళలకు హక్కులు సమానత్వం సాధికారతను గుర్తుచేసే ప్రత్యేక రోజు ఇది. సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను చర్చించి వారి అభివృద్ధికి మార్గాలను అన్వేషించే రోజుగా ఇది గుర్తింపు పొందింది..

**మహిళా దినోత్సవం ఆవిర్భావం....**

మహిళల హక్కుల కోసం జరిగే పోరాటాల ఫలితంగానే ఈ దినోత్సవం ప్రారంభమైందని ముఖ్యంగా 1986 న్యూయార్క్ ఉమెన్ గవర్నమెంట్ వర్కర్స్ స్ట్రైక్ తర్వాత మహిళల హక్కుల ఉద్యమం ప్రపంచవ్యాప్తంగా బలపడింది. అనంతరం 1910 లో జరిగిన ఇంటర్నేషనల్ సోషలిస్ట్ ఉమెన్స్ కాన్ఫరెన్స్ 1910 లో మహిళా దినోత్సవం ప్రతి సంవత్సరం జరపాలని నిర్ణయించారు. 1975లో యునైటెడ్ నేషన్స్ అధికారికంగా మహిళా దినోత్సవాన్ని గుర్తించింది.

**మహిళల ప్రాధాన్యం.....**

మహిళల కుటుంబానికి మాత్రమే కాకుండా సమాజ అభివృద్ధి కూడా ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నారు రాజకీయాలు విద్య వైద్యం క్రీడలు శాస్త్ర సాంకేతిక రంగాల్లో మహిళలు విశేష విజయాలు సాధిస్తున్నారు. ఒకప్పుడు ఇంటి పనులకు మాత్రమే పరిమితమైన మహిళలు ఇప్పుడు దేశాన్ని ముందుకు నడిపించే నాయకులుగా నిలుస్తున్నారు.

**భారతదేశంలో మహిళల ప్రగతి...**

భారతదేశంలో అనేక మహిళలు చరిత్రలో నిలిచిపోయే విధంగా సేవలందించారు. ఉదాహరణకు... ఇందిరా గాంధీ భారతదేశ తొలి మహిళా ప్రధాని, కల్పనా చావ్లా అంతరిక్షంలో అడుగుపెట్టిన భారతీయ మహిళ, పీవీ సింధు ఒలంపిక్ పతాక విజేత బ్యాడ్మింటన్ క్రీడాకారిణి, ఈ మహిళను ప్రపంచానికి భారత మహిళా ప్రతిభను చాటిచెప్పారు.

**సమాజంలో ఇంకా ఉన్న సవాళ్లు.....**

ఇప్పటికే మహిళలు కొన్ని సమస్యలను ఎదుర్కొంటున్నారు. లింగ వివక్ష మహిళలపై హింస,విద్యా ఉపాధి అవకాశాల్లో అసమానత, ఈ సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వాలు సామాజిక సంస్థలు కలిసి పనిచేయవలసిన అవసరం ఉంది. మహిళలకు విద్య ఉపాధి అవకాశాలు సమాన హక్కులు కల్పిస్తే సమాజం మరింత అభివృద్ధి చెందుతుంది మహిళలు గౌరవించడం వారి ప్రతిభను ప్రోత్సహించడం ప్రతి ఒక్కరి బాధ్యతగా చేసుకోవాలి.

## తిరుమలాయపాలెం ప్రజలకు సేవలు అందిస్తున్న వైద్యా విధాన పరిషత్ సూపర్డెంట్ డాక్టర్ కృప ఉషశ్రీ



మార్చి 8వ తారీకున జరుపుకునే అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా సమాజానికి సేవలు అందిస్తూ ఆదర్శంగా నిలుస్తున్న మహిళల స్మరించుకోవడం ఎంతో ముఖ్యమైనది. అటువంటి సేవ మిత్రులు తిరుమలాయపాలెం ప్రభుత్వ ఆసుపత్రి వైద్యాధికారిని డాక్టర్ కృప ఉషశ్రీ ఒకరు. గ్రామీణ ప్రాంత ప్రజలకు వైద్య సేవలను అందిస్తూ ఆమె చేస్తున్న సేవలు ప్రశంసనీయం. తిరుమలాయపాలెం మండలంలో పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించడంలో డాక్టర్ ఉప ఉషశ్రీ కీలకపాత్ర పూజిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవలు అందుబాటులో లేక ఇబ్బందులు పడుతున్న ప్రజలకు ఆమె సమయానికి శిక్ష అందిస్తూ నమ్మకాన్ని కలిగిస్తున్నారు. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగిని ఆప్యాయంగా పలకరిస్తూ వారి ఆరోగ్య సమస్యలను శ్రద్ధగా పరిశీలించి తగిన శిక్ష అందించడం ఆమె ప్రత్యేకత. ముఖ్యంగా గర్భిణీ స్త్రీలు చిన్నారులు ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ చూపుతో అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరోగ్య పథకాలను ప్రజలకు చేరవేసేందుకు కూడా ఆమె కృషి చేస్తున్నారు. గ్రామాల్లో వైద్య శిబిరాలు నిర్వహించడం ఆరోగ్యం పై అవగాహన కల్పించడం ద్వారా ప్రజల ఆరోగ్య సంరక్షణలో ముందుంటున్నారు. మహిళగా బాధ్యతలు నిర్వర్తిస్తూ ఒక వైద్యాధికారినిగా సమాజానికి సేవ చేయడం డాక్టర్ ఎంతోమందికి ఆదర్శంగా నిలుస్తున్నారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించగలరా అనే విషయాన్ని ఆమె తన సేవల ద్వారా నిరూపిస్తున్నారు. డాక్టర్ కృప ఉషశ్రీ తన సేవలను గుర్తిస్తూ జిల్లా ఉన్నతాధికారుల నుండి 11 సార్లు అవార్డులు అందుకున్నారు

## మండల పరిషత్ కార్యాలయం సూపర్డెంట్ ఎం శారద



మండల పరిషత్ కార్యాలయం సూపర్డెంట్ ఎం శారద మాట్లాడుతూ.... మహిళా దినోత్సవ సందర్భంగా తిరుమలాయపాలెం మండల పరిషత్ కార్యాల సిబ్బంది శారద మాట్లాడుతూ మహిళలు ప్రతి రంగంలో ముందంజలో ఉన్నారని తెలిపారు. సమాజాభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో కీలకమైన పేర్కొన్నారు మహిళలకు విద్య ఉపాధి అవకాశాలు పెరిగితే కుటుంబం మాత్రమే కాకుండా దేశం కూడా అభివృద్ధి చెందుతూ ఉన్నారు. మహిళల తమ హక్కులను తెలుసుకొని ధైర్యంగా ముందుకు సాగాలని సమానత్వం సాధికారత కోసం ప్రతి ఒక్కరు విషయాలని ఆదేశించారు మహిళా దినోత్సవం మహిళల సాధనాలకు గుర్తు చేసుకునే రోజు మాత్రమే కాకుండా భవిష్యత్తులో ప్రేరణ కలిగించే సందర్భముగా భావించాలని తెలిపారు.



## శానిటేషన్ సూపర్వైజర్ వేల్పుల కుమారి

తిరుమలాయపాలెం వైద్య విధాన పరిషత్ శానిటేషన్ సూపర్వైజర్ వేల్పుల కుమారి మాట్లాడుతూ సమాజంలో మహిళలు మహిళ సాధికారత సాధించినప్పుడే వారికి నిజమైన గౌరవం దక్కుతుందని ప్రతి మహిళ ప్రశ్నించే తత్వం నేర్చుకోవాలని మగవారిపై ఆధారపడకుండా స్వయం శక్తితో ఎదగాలని సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో కీలకమని ఆమె అన్నారు.

## ప్రగతిశీల మహిళా సంఘం పాలేరు డివిజన్ కార్యదర్శి గోకినపల్లి సరోజన




ప్రగతిశీల మహిళా సంఘం పాలేరు డివిజన్ కార్యదర్శి గోకినపల్లి సరోజన ప్రగతిశీల మహిళా సంఘం పాలేరు డివిజన్ కార్యదర్శి గోకినపల్లి సరోజన మాట్లాడుతూ..... ప్రస్తుత కాలంలో మహిళలు సమాజాభివృద్ధిలో కీలకపాత్ర పూజిస్తున్నారని పేర్కొన్నారు కుటుంబం నుండి దేశాభివృద్ధి వరకు ప్రతి రంగంలో మహిళలు సేవలు అమూల్యమని ఆమె పేర్కొన్నారు మహిళలు విద్యా ఉద్యోగం వ్యాపార రాజకీయ రంగాల్లో ముందు సాగుతూ సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నారని తెలిపారు. హక్కులు బాధ్యతలు తెలుసుకొని ఆత్మ విశ్వాసం ముందు సాగాలని అనుసరించే ప్రభుత్వ మహిళల అభివృద్ధి కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు చేసుకోవాలని కోరారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం మహిళా సాధికారతగా ప్రతిగా దిగుతుందని సమాజంలో ఐక్యంగా ఉంటే సమాజంలో మరింత మార్పు సహజమవుతుందని పేర్కొన్నారు.



## సెర్ప్ వివోఎ ల జిల్లా అధ్యక్షురాలు వేల్పుల సుశీల

సెర్ప్ వివోఏల వేల్పుల సుశీల మాట్లాడుతూ.... మహిళలకు విద్య ఉపాధి హార్థిక స్వయం కల్పన మన ఎంతో ముఖ్యమైన అమూల్ పేర్కొన్నారు మహిళలు ఆత్మహత్య ముందు సాగితే కుటుంబం మాత్రమే కాకుండా సమాజ అభివృద్ధిలో కూడా కీలకపాత్ర పోషించగలరని తెలిపారు. ప్రస్తుత కాలంలో మహిళలు అని రంగాల్లో ప్రతి ఒక్కరి పరిస్థితికి తోడ్పడుతున్నారని మహిళలపై జరిగే అన్యాయాలు కార్యకర్తలను సమాజం మొత్తం తీర్చగట్టుగా పనిచేయవలసిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా మహిళల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు మహిళలు అన్ని రంగాల్లో ముందున్నప్పుడే సమాన హక్కును సాధించగలరని పేర్కొన్నారు.

# మహిళలు ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేయాలి

**కరీంనగర్, రాజముద్ర న్యూస్:**

మహిళలు ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేయాలని, ఉద్యోగాలు, వ్యాపారాల ద్వారా ఆర్థిక సాధికారత సాధించాలని, తద్వారా సమాజంలో గుర్తింపు పొందాలని అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే అన్నారు. కలెక్టరేట్ ఆడిటోరియంలో మహిళా ఉద్యోగులు, అధికారులు, సిబ్బంది ఆధ్వర్యంలో ముందస్తు మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు.

**ఆర్థిక సాధికారత సాధించాలి**
**అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే**

ఈ కార్యక్రమానికి హాజరైన అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో నాయకత్వ బాధ్యతలను చేపట్టాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ, ప్రైవేటు అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ ఆర్థికంగా ఎదగాలని సూచించారు. ఉన్నత విద్య అభ్యసించి మంచి గుర్తింపు పొందవచ్చని తెలిపారు. వ్యాపార రంగంలోనూ మహిళలు తమదైన ముద్ర వేస్తూ రాణిస్తున్నారని అన్నారు. అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్ మాట్లాడుతూ లింగ వివక్ష లేని సమాజాన్ని నిర్మించినప్పుడే అసలైన అభివృద్ధి సాధ్యమని అన్నారు. మహిళా అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని కోరారు. దేశ అభివృద్ధికి, ప్రగతికి మహిళలు మూలస్తంభమని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ఆర్డీఓ మహేశ్వర్, మహిళా అధికారులు, ఉద్యోగులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు



## నేలకోండపల్లి లో పండిట్ దిన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ

**ఖమ్మం, రాజముద్ర న్యూస్**

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు నారపురాజు రామచంద్రరావు పిలుపు మేరకు జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వర రావు ఆదేశాలమేరకు పండిట్ దిన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహాభియాన్ 2026 మండల ప్రశిక్షణ శిబిరం నేలకొండపల్లి మండలంలోని స్థానిక శ్రీకర గార్డెన్ లో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు పాగర్తి సుధాకర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.. మొదట దీనికి ముఖ్య అతిథిగా పాలేరు అసెంబ్లీ ఇంచార్జ్ నున్నా రవికుమార్, బిజెపి రాష్ట్ర కోశాధికారి దేవకీ వాసుదేవరావు పార్టీ జెండా ఆవిష్కరించి కార్యక్రమం ప్రారంభించారు, పలువురు వక్తలు మండల నాయకులకు, బూత్ అధ్యక్షులకు, ప్రశిక్షణ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ పండిట్ దిన్ దయాళ్ ఉపాధ్యాయ మూల సిద్ధాంతం, కేంద్ర ప్రభుత్వం పథకాల గురించి వివరించారు,పండిట్ దిన్ దయాళ్ ఉపాధ్యాయ ఏకన్మతవాదం, సంక్షేమ పథకాలు క్షేత్ర స్థాయిలో ప్రజలకు అందేలా ప్రతి కార్యకర్త బూత్ స్థాయిలో వివరించాలని , ప్రజల సమస్యలు గుర్తించి పరిష్కార మార్గం చూపాలని సూచించారు ఈ సందర్భంగా బిజెపి నేలకొండపల్లి మండలం ప్రశిక్షణ కార్యక్రమం విజయవంతం అయినందుకు రాష్ట్ర, జిల్లా నాయకులు బిజెపి నేలకొండపల్లి మండలం కమిటీని అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో వక్తలు వాసకి దేవకిరావు,నున్నా రవికుమార్, గల్లా సత్యనారాయణ, మంద సరస్వతి, వేల్పుల సుధాకర్, జ్వాల నర్సింహారావు, దుర్గాప్రసాద్ రెడ్డి కార్యక్రమ మండల ప్రభారి కళ్ళెం విజయారెడ్డి, నాయకులు నాయుడు రాఘవరావు, భువనసి దుర్గారావు మల్లేబోయిన గోవిందరావు, బాజా రామకృష్ణ, సూరేపల్లి జ్ఞానరత్నం, మన్నె కృష్ణారావు సయ్యద్ మోహినుద్దీన్, కందరబోయినవెంకటరమణ,కందరబోయిన గోపి, పుట్టా సత్యనారాయణ, కొండా హర్ష వర్ధన్,తేజవత్ మల్లికార్జున్, ఎలిగేటి నరసింహారావు , ఎలిగేటి వెంకటేష్, గురజాల వీరబాబు, కొదమగుండ్ల స్వామిదాస్, మన్నె రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు

## కళాశాల నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలి



**బిజెపి జిల్లా నాయకులు గుండా ఉపేందర్ రెడ్డి**

**ఖమ్మం, రాజముద్ర న్యూస్**

కూసుమంచి మండల కేంద్రంలో నిర్మిస్తున్న ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనం అసంపూర్తిగా మిగిలిపోయిందని బిజెపి జిల్లా నాయకులు గుండా ఉపేందర్ రెడ్డి అన్నారు.శనివారం పార్టీ శ్రేణులతో కలిసి కళాశాల భవనాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాల పనుల్లో పురోగతి లేదని,నిర్మాణంలో నాణ్యత లోపించిందని ఆరోపించారు.చేపట్టిన పనులను గుత్తేదారుడు నాసిరకం మెటీరియల్ తో నిర్మాణం చేపడుతున్నారని విమర్శించారు.పనులను సకాలంలో పూర్తి చేయకపోవడంతో పేద విద్యార్థుల పట్ల కాంగ్రెస్ పార్టీకి ఉన్న ఉదాసీనత అద్దం పడుతుందని వెల్లడించారు.ఇకనైనా సంబంధిత అధికారులు చొరవ తీసుకుని కళాశాల నిర్మాణం త్వరితగతిన పూర్తయ్యేలా చూడాలని కోరారు.లేని యెడల బిజెపి ఆధ్వర్యంలో నిరసన చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బిజెపి మహిళ మోర్చా నాయకురాలు,వార్డు సభ్యురాలు మంద నవ్య చంద్రశేఖర్ గౌడ్,నాయకులు పిట్టల వేణు,ఆడెపు మధు తదితరులు పాల్గొన్నారు.

## సమస్య పరిష్కారం అయ్యేవరకు ఉపాధ్యాయులకు అండగా ఉంటాం

**డీఎస్సీ 2003 అభ్యర్థులు, ఉపాధ్యాయులకు ఎమ్మెల్సీ మల్క కొమరయ్య భరోసా**

**హైదరాబాద్, మార్చి 7:**

పాత పెన్షన్ విధానం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద 2003 ఉద్యోగ ఉపాధ్యాయ పాత పెన్షన్ పోరాట సమితి ఆధ్వర్యంలో మహా విజ్ఞాపన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఉపాధ్యాయ ఎమ్మెల్సీలు మల్క కొమరయ్య, AVN రెడ్డి, టీపీయూఎస్, ఇతర ఉపాధ్యాయ సంఘాల నేతలు పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మల్క కొమరయ్య మాట్లాడుతూ ఉద్యోగులు, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం అయ్యే వరకు తమ అండ ఎప్పుడూ ఉంటుందని భరోసా ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో 57 అమలు చేయడం తోపాటు హైకోర్టు తీర్పు అమలు అయ్యే వరకు తమ తరఫున పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. మండలిలో ప్రశ్నించడం తోపాటు కోర్టులోనూ న్యాయపోరాటం చేసి ప్రభుత్వాన్ని కార్నర్ చేసి ఉపాధ్యాయులకు న్యాయం జరిగేలా చూస్తామని అన్నారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులకు కొత్త పెన్షన్ విధానం తీసుకొచ్చే ముందు కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాల అభిప్రాయాలు కోరిందని, అప్పట్లో కూడా రాష్ట్ర ప్రభుత్వం కొత్త పెన్షన్ విధానాన్నే అమలు చేస్తామని చెప్పిందని పేర్కొన్నారు. ఉద్యోగులు, ఉపాధ్యాయుల సంక్షేమంలో రాష్ట్ర ప్రభు త్వం పూర్తిగా విఫలమైందని విమర్శిం చారు. జీవో 317 తోపాటు ఇతర సమస్యల పరిష్కారంలో గత ప్రభుత్వం, ప్రస్తుత ప్రభుత్వం ఇబ్బందులు పెడుతూనే ఉన్నాయని అన్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 420 హామీలలో ఉద్యోగులు, ఉపాధ్యాయులకు ఓపీఎస్ విధానం అమలు చేస్తామని పేర్కొన్నదని గుర్తుచేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తైనా ఆ హామీని అమలు చేయకపోవడం దురదృష్టకరమని మండిపడ్డారు. దీంతో విద్యార్థులకు పాఠాలు చెప్పాల్సిన ఉపాధ్యాయులు రోడ్డెక్కి ధర్నాలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. ఉద్యోగులు, ఉపాధ్యాయుల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం జీవో నంబర్ 57 తీసుకొచ్చిందని చెప్పారు. ఆ జీవో ప్రకారం దేశంలోని 16 రాష్ట్రాల్లో పాత పెన్షన్ విధానం అమలు చేస్తున్నారని వివరించారు. అయితే తెలంగాణలో ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి కారణంగా ఉపాధ్యాయులు ధర్నాలు చేయాల్సిన పరిస్థితి నెలకొనడం బాధాకరమని పేర్కొన్నారు. పోరాటం చేసి సాధించుకున్న తెలంగాణలో ఉపాధ్యాయులు ధర్నాలు చేయాల్సిన పరిస్థితికి తీసుకురావడం దురదృష్టకరమని అన్నారు.

